# జీఎస్టీ తగ్గింపుతో వాహనాల కొనుగోలు దారులకు భారీ ఊరట

## - ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల - రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ 2.0 ర్యాలీ

## - ర్యాలీని ప్రారంభించిన నగర మేయర్ గంగాడ సుజాత

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 16**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ పన్నుల తగ్గింపు నిర్ణయంతో వాహనాల కొనుగోలు ధరలకు భారీ ఊరట డబ్బు ఆదా లభిస్తుందని ఒంగోలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్. సుశీల పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ 2.0 కార్యక్రమంలో భాగంగా స్మాల్ వెహికల్స్ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. అనంతరం ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల మాట్లాడుతూ వికాస్ విశ్వాస్.. నమ్మకమైన అభివృద్ధి అనే నినాదంతో వాహనాల యొక్క జీఎస్టీ తగ్గుదలను తెలియపరుస్తూ స్మాల్ వెహికల్స్ ఆటో రిక్షా, మోటార్ కార్స్, క్యాబ్స్, లారీలు, బస్సులు, ట్రాక్టర్స్ కు 28శాతం నుండి 18శాతం వరకు జీఎస్టీ తగ్గింపు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 12 శాతం నుంచి ఐదు శాతం వరకు రాయితీనిస్తూ ఇదివరకు రూ. 9.80 లక్షల ధర గల మినీ ట్రక్ దాదాపు రెండు లక్షల 75 వేల రూపాయలు జిఎస్టి సవరించిన 18శాతం రేటుతో



అదే వాహనంపై ఒక లక్ష 40 వేల రూపాయలు పన్ను తగ్గిందని, ఇది చిన్న వాహనదారులకు పెద్ద లబ్ధి అని డిటిసి సుశీల పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ అరుదైన అవకాశాన్ని, రాయితీలను ప్రకాశం జిల్లాలోని వాహన కొనుగోలు దారలు వినియోగించుకుని లబ్ధి పొందగలరని ఆమె కోరారు. అందుకోసమే అవగాన ర్యాలీ నిర్వహించడం



జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో కళావతి, డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ డి. సత్య ప్రకాష్, మోటార్ వాహన తనిఖీ అధికారులు, కార్యాలయ సిబ్బంది, డీలర్స్, గవర్నమెంట్ స్కీం లబ్ధి పొందినటువంటి ఆటో డ్రైవర్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్వర్టర్ విరాళం





**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,16:**

తిరుపతి జిల్లా గూడూరులోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్‌కు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రగతి సేవా సంస్థ,శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా 19,000 విలువైన ఇన్వర్టర్‌ను గురువారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, గతంలో కూడా ఆసుపత్రికి పలు ఉపయోగకర పరికరాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ జరీనా బేగం, డాక్టర్ రాజా ప్రసన్న, శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో దామచర్ల ప్రత్యేక పూజలు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 16**

ఒంగోలు శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు గురువారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం సందర్శించి గురు రాఘవేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రులతో పాటు, సహచర శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహా సుదర్శన హోమం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 16**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం మహా సుదర్శన హోమాన్ని ప్రముఖ వైఖానస ఆగమపండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత శ్రీగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు జయంతిని పురస్కరించుకొని స్థానిక నీరజ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో ఆలూరు వెంకట రమణారావు చిత్ర పటానికి రమణా రావు సతీమణి, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కుమారులు డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రతిష్ఠించిన ఆలూరు వెంకట రమణారావు విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. శ్రీగిరి దేవస్థానం అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక సామాజిక విద్యా వైద్య రంగాలకు..వేద విద్యా వ్యాప్తికి ఆలూరు వెంకట రమణారావు చేసిన సేవలను పలువురు శ్లాఘించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణితో పాటు ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు , ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, కుమార ఆత్రేయ, ఫణి కుమార్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మహా సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. మహా సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని వేద పండితులు వేద ఆశీర్వచనం అంద చేశారు.

# ఇలగనూరు గ్రామ పంచాయతీ నందు రైతులకు యూరియా కార్డులు పంపిణీ





**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, అక్టోబర్ 16 :**

శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి,రావిళ్ల మునిరాజా నాయుడు, ఆదేశాల మేరకు ఇలాగనూరు గ్రామ పంచాయతీ నందు రైతు లుకు యూరియా కార్డు లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఇలాగనూరు ఆయకట్టు చైర్మన్, టీడీపి కన్వీనర్ దావులూరు సుశేఖర్ నాయుడు, ఇలాగనూరు టీడీపి అధ్యక్షులు ఈదురు రామయ్య, అగ్రికల్చర్ ఆసిటెంట్ పవన్ కుమార్, నక్క నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోడ పత్రిక పత్రిక ఆవిష్కరణ



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 16**

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని కోరుతూ ప్రచురించిన గోడ పత్రిక ను గురువారం ఒంగోలు పట్టణంలో సిపిఐ కార్యాలయం లింగయ్య భవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లో భాగంగా ప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కల్యాణ్, నాయకులు తాహిద్, ఇర్ఫాజ్, లోకేష్, స్టాలిన్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# భూసారపరీక్షలు-నమూనా సేకరణ , ప్రయోజనాల పై విద్యార్థులకు శిక్షణ



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్16**

గిద్దలూరు పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు, కే. రాజశ్రీ ఆధ్వర్యంలో "భూసార పరీక్షలు-నమూనా సేకరణ , ప్రయోజనాలు" పై 9 వ తరగతి విద్యార్థుల కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ,సహాయ వ్యవసాయ సంచాలకులు,ప్రయోజనాలు భూసార పరీక్షా కేంద్రం, ఒంగోలు సుచరిత భూసార పరీక్షల ముఖ్య ఉదేశ్యం తెలియజేస్తూ నేలలో సహజంగా ఉన్న పోషకాలు స్థాయిని తెలుసుకొని,వేయబోవు పంటలకు ఎరువుల మోతాదులను నిర్వహించుటకు చౌడు, ఆమ్ల గుణాల స్థాయిని నిర్ధారించి సరిచేయుట, తద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు.మట్టి పరీక్షల లో ఆమ్ల, క్షార సూచిక, లవణ స్థాయి, సేంద్రియ కర్బనం,



భాస్వరం,పోటాషియం లభ్యత మొదలైనవి ఏ నిష్పత్తిలో ఉన్నాయో తెలుసుకోవడం వలన నాటిన పైరుకు వయస్సుని బట్టి, కాలాన్ని బట్టి అవసరమైన ఎరువులను సరైన పాళ్ళలో అందించవచ్చునన్నారు. ఈ పరీక్షల వలన ఆమ్ల గుణం ఉన్న నేలలను సున్నంతో, క్షార గుణం ఉన్న నేలలను జిప్సమ్ తో బాగుచేసుకోవచ్చనన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ,మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి,వ్యవసాయధికారి శైలజా రాణి, విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు పీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 16**

గత నాలుగైదు రోజులుగా ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఏర్పాట్లలో బిజీ బిజీ గా ఉన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి గురువారం నాడు ప్రకాశం జిల్లా మంత్రులు ఎమ్మెల్యే లతోకలసి మంత్రాలయంలోని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.



# మోడీ పర్యటనతో రాష్టానికి ప్రయోజనం ఏముంది

## జీఎస్టీ సభలతో ప్రజాధనం వృధా -సయ్యద్ జావీద్ అన్వర్

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 16**

పేద ప్రజలకు జీఎస్టీ తగ్గించామని కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా కర్నూలులో సభ ఏర్పాటు చేసి,ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించడం వల్ల రాష్ట్రానికి ఏమి ప్రయోజనం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ గురువారం ఒక ప్రకటనలు ఎద్దేవా చేశారు. ఇటువంటి పర్యటన వలన కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా కావడం తప్ప ప్రయోజనమేమీ లేదని తెలిపారు.నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటువంటి తూతు మంత్రపు పర్యటనల వల్ల ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని అన్నారు.సుదూర



ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శ్రీశైలానికి వెళ్లడానికి కనీసం రైల్వే కనెక్టివిటీని కూడా కూటమి నాయకులు ఏర్పాటు చేయించకపోవడం ఈ ప్రాంత నాయకుల అసమర్థతకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించకుండా ప్రజలను మభ్యపెడుతూ చేసేది గోరింత అయితే ఆర్భాటం కొండంత చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతుందన్నారు. జీఎస్టీ వలన వసూలు చేసే ధనం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారో ఎవరికి అంతుపట్టని విషయం అని అన్నారు.ఎన్డీఏ కూటమి పాలన వల్ల ఈ రాష్ట్రం అగమ్యగోచరంగా తయారయిందని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన కొమరోలు ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థి నరేంద్ర

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొమరోలు నరేంద్ర అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రగతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందుల సందీప్ రెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.




పాఠశాల స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో విజయ పరంపర కొనసాగించిన నరేంద్ర జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి పోటీలు సింగరాయకొండలో నిర్వహించగా, ఆ పోటీలలో పాల్గొన్న నరేంద్ర 100 మీటర్ల పరువు పందెంలో ప్రథమ స్థానం, లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించాడు. దీనితో జిల్లా స్థాయి పోటీల నిర్వాహకులు నరేంద్రను రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక చేశారు. నరేంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు అరత సాధించడం పట్ల ప్రగతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందుల సందీప్ రెడ్డి, అధ్యాపకులు ,తోటి విద్యార్థులు, నరేంద్ర తల్లిదండ్రులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్రను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కందుల సందీప్ రెడ్డి నరేంద్రకు మెమెంటు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయ పరంపరలు కొనసాగించి కళాశాలకు, కొమరోలు మండలానికి ,తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# యువనేత లాంగ్ లీవ్ - తరగని.. చెదరని అభిమానుల మధ్య శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుక

**– జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభిమానుల సామాజిక సేవ కార్యక్రమాలు – జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**












**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 16**

యువనేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి శిద్దా రాఘవరావు తనయులు శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన; వేడుకలు; ఒంగోలు లోని వారి నివాసంలో; అభిమానుల కోలాహలం నడుమ అట్టహసంగా జరిగాయి. పుట్టినరోజు; శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు, పలు పార్టీల నాయకులు, యువత,వ్యాపార వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ వేడుకలలో అభిమానులు,వ్యాపార,వాణిజ్య,గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని శిద్దా సుధీర్ కుమార్ కు జన్మదిన శు భకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల సమక్షంలో ఒంగోలు లోని వారి నివాసంలో లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కుటుంబ సభ్యులతో; కలసి కట్ చేశారు. తొలుత శిద్దా రాఘవరావు దంపతులు శిద్దా సుధీర్ కుమార్ కు కేక్ తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పుటూరి కృష్ణ, ఆధ్వర్యంలో; భారీ గజమాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులు; శిద్దా రాఘవరావు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు కొఠారి నాగేశ్వర రావు,కొమ్మూరి రవిచంద్ర, పఠాన్ హనీఫ్ ఖాన్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు; సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు,జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీ కేక్ గజ మాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులను, శిద్దా రాఘవరావు; దంపతులను; సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు,చీమకుర్తి, దర్శి,మార్కాపురం, పొదిలి, ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దా సుధీర్ కుమార్ కు శు భాకాంక్షలు తెలియచేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన బాణసంచా తో శిద్దా సుధీర్ కుమార్ నివాసం సందడి నెలకొంది.

**చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో...:** శిద్దా సుధీర్ కుమార్ జన్మదినం సందర్భంగా; ఆలయ అర్చకులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులను మంగళ వాయిద్యాల నడుమ,వేద మంత్రాలతో; పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో వేంచేసివున్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి బాబు,కాట్రగడ్డ రమణయ్య; ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులతో; కలసి కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్.వెంకటేశ్వర్లు,వాసవి గ్రానైట్,గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ గజమాల ను శిద్దా సుధీర్ కుమార్; దంపతులకు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి కి చెందిన పలువురు ప్రముఖులు శిద్దా సుధీర్ కుమార్ కు శు భాకాంక్షలు తెలిపారు.

**ఆదర్శంగా నిలిచిన సామాజిక సేవా కార్యక్రమాలు...:** శిద్దా సుదీర్ కుమార్ జన్మదినం సందర్భంగా శిద్దా అభిమానులు శ్రీ హరిహర క్షేత్రంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా చీమకుర్తి ఎస్.కె.ఆర్ బధిరదుల పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్,బండ్ల మూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్,అట వస్తువులు, పాటి మీద పాలెం ప్రాథమిక స్కూల్ మధ్యాహ్న భోజన పథకం అమలుకు గ్యాస్ ఖర్చును ఇంటర్నెట్ సదుపాయం; శిద్దా సుధీర్ కుమార్,తల్లిదండ్రులతో కలసి అందజేశారు. దర్శి నగరంలో శిద్దా అభిమానులు, మండాది సుబ్బారావు ఆధ్వర్యంలో వృద్దులకు నూతన వస్త్రాలు, అన్నదానం,మునిసిపల్ సానిటరీ కార్మికులకు చీరలు పంపిణి చేశారు.

**జ్యోతి గ్రానైట్ లో...:** శిద్దా సుధీర్ కుమార్ జన్మదినం సందర్భంగా గుళ్ళాపల్లి ఎస్ ఇ. జెడ్ జ్యోతి గ్రానైట్ ఆవరణలో జరిగిన , రక్త దాన శిబిరానికి గ్రానైట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ.ఎమ్.శివరామ్ ఒంగోలు రిమ్స్; ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతి గ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ రక్త దాన శిబిరం లో సుమారు 100 యూనిట్లు రక్తం దాతల నుండి సేకరించినట్లు సి.ఓ.ఓ ఎమ్. శివరాం తెలిపారు. అనంతరం సి.ఓ.ఓ ఎమ్.శివరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను శిద్దా సుధీర్ కుమార్ కట్ చేశారు. జ్యోతి గ్రానైట్ సిబ్బంది భారీ గజమాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులను సత్కరించారు.

# మోడీ 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, పారంభోత్సవాలు

**ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు**



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 16**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూల్ లో జరిగిన బహిరంగ సభ ద్వారా 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం సంతోషకరమని బిజెపి నాయకులు అన్నారు. జాతికి అంకితం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఎన్డీఏ గవర్నమెంట్ కి ఘనంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో కర్నూలులో 2886 కోట్లతో విద్యుత్ ప్రాజెక్టులు, కర్నూలు జిల్లా ఓర్వకల్లు లో 2786 కోట్ల పారిశ్రామిక కేంద్రం, కడప జిల్లా కొప్పర్తిలో 2136 కోట్ల పారిశ్రామిక కేంద్రం, 677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు, 964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం షీలా నగర్ రోడ్డు అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్ రామకృష్ణ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నాగరాజు నవీన్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహానికి త్వరలో వార్డెన్ నియామకం

**ఎంఈఓ రాజాల కొండారెడ్డి**

**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 16**

మండలంలోని శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ పరిధిలోని కెజిబివి టైప్ 4 బాలికల వసతి గృహానికి త్వరలో వార్డెన్ నియామకం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు గురువారం శీలంవారిపల్లి ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఎంఈఓ కొండారెడ్డి తనిఖీచేశారు. వసతి గృహ సంరక్షకురాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని బాలికలు ఉపాధ్యాయులు ఎంఈఓ దృష్టికి తీసుకుపోయారు. గతంలో నియమించిన వార్డెన్ విధులలో చేరనందున కొత్త వారిని త్వరలోనే నియమిస్తామని ఎంఈఓ హామీ ఇచ్చారు పదవతరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచి ప్రత్యేకంగా నామినల్ రోల్స్ తయారు చేయడం ఉండదని యుడైస్ గణాంకాలలోని వివరాలను ప్రమాణంగా తీసుకోవడం జరుగుతుందని ఉపాధ్యాయులకు తెలిపారు. ఏదైనా సవరణలు అవసరమైతే వెంటనే యుడైస్ లో చేసుకోవచ్చన్నారు అపార్ గుర్తింపు సంఖ్య ప్రతి విద్యార్థికి



ఖచ్చితంగా అవసరమని, ప్రత్యేక ఆధార్ కేంద్రాలు పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నందున విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం తెలియజెప్పాలని సూచించారు ఎంఈఓ కొండారెడ్డి తో పాటు శీలంవారిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడే ప్రసాదు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఘనంగా బాల యేసు దేవాలయ ప్రతిష్ట



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 16**

నెల్లూరు మేత్రాసనం మార్కాపురం విచారణ పెదనాగులవరం గ్రామంలో బాల యేసు దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మార్కాపురం చర్చి ఫాదర్ ఎర్రం జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మేత్రాణులు ఎండి ప్రకాశం ముఖ్య అతిథిగా పాల్గొని దేవాలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. వికర్ జనరల్ ఇన్నయ్య, మనీ , ఛాన్సలర్ జోసెఫ్, 12 మంది గురువులతో ప్రథమ కృతజ్ఞత బలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా మేత్రాణులు ఎండి ప్రకాశం సందేశమిస్తూ 1963 సంవత్సరంలో కొరియా కోస్ పెదనాలవరం లో చర్చి నిర్మాణం చేశారని అది శిథిలావస్థకు చేరడంతో దేవుని కృప వలన ఫాదర్ ఎర్రం జాన్ ఆధ్వర్యంలో సుందరమైన నూతన దేవాలయ నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు విచారణల నుండి భక్తులు యువతీ యువకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక చరిత్రలో మైలురాయి

**సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్ పై ర్యాలీ**



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 16**

మార్కాపురం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ పన్నుల తగ్గింపుపై భారీ వాహనాలతో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ఎస్వీకేపీ కాలేజీ నుండి సెవెన్ హిల్స్ వరకు వాహనాలతో కొనసాగింది. ఈ ర్యాలీకి ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సిటిఓ నరసింహారావు, ఆర్టీవో చందన, కందుల రామిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక చరిత్రలో మైలురాయిగా నిలిచాయని నరసింహారావు పేర్కొన్నారు. నిత్యావసరాలు, మందులపై జీరో జీఎస్టీ, వ్యవసాయ పరికరాలపై పన్ను తగ్గింపు వంటి నిర్ణయాలు ప్రజలకు ఉపశమనం కలిగించాయని అన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న బొబ్బూరి రమేష్



**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 16**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మారాసుల రాయుడు నూతన గృహప్రవేశ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నూతన గృహప్రవేశ వేడుకలకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పూజా కార్యక్రమంలో పాల్గొని మారసుల రాయుడు కుటుంబ సభ్యులను ఆశీర్వదించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు కొత్త గృహంలో సుఖశాంతులు, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య,టిడిపి నాయకులు బోయిన రాయుడు, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు

# తిప్పులూరి పెద రంగారెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ మాదాసి వెంకయ్య



**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 16**

మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని తిప్పులూరి ప్రతాప్ రెడ్డి తండ్రి గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ తిప్పులూరి పద్మ మామ తిప్పులూరి పెద్ద రంగారెడ్డి దశదిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి కొండపి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త పి డి సి సి బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు జడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, స్టేట్ ఆర్ టి ఐ వింగ్ సెక్రటరీ పిల్లి తిరుపతి రెడ్డి, స్థానిక మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ పై లైవ్ డెమో




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 16**

గుండె జబ్బుల బారిన పడిన వారిని తక్షణమే కాపాడే సంజీవని సి పి ఆర్ పద్దతి అని, ఇంట్లో బయట ఆఫీస్ లో ప్రతి ఒక్కరూ సి పి ఆర్ చేసే విధానం పై అవగాహన కలిగి ఉండాలని జి జి హెచ్ సుపరింటెండెంట్ డా. మాణిక్య రావు తెలిపారు. సి పి ఆర్ అవేరెన్స్ వీక్ లో భాగంగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ప్రజలకి అవగాహన, లైవ్ డెమో కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు సి పి ఆర్ చేసే విధానం పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికులచే సిపిఆర్ చేసే విధానం వారి చేత స్వయంగా చేయించారు. మహిళలు, చిన్నారులు సైతం స్వచ్ఛందంగా సి పి ఆర్ చెయ్యడం విశేషం. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సుపరింటెండెంట్ డా. ప్రభాకర్, అనస్థీషియా ఇంఛార్జి హెచ్ఓడి డా.చలపతి, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడి డా.శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ త్రినాధ్, అసిస్టంట్ ప్రొఫెసర్ డా. ప్రణీత్, డా.యశో వర్ధన్, పాల్గొన్నారు.

